ప్రజాశక్తి

Vol. 2, no. 83

(Mar. 29, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 83

(Mar. 29, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 29-3-47 శనివారం [సంచిక 83

రాజ్యాంగ పరిషత్తుకై బర్మాలో ఎన్నికలు

రంగూన్, మార్చి 27

కమ్యూనిస్టులకు మంచి పలుకుబడిగల చోట్లలో తెంటి పాలిస్టురిగ్ తన అభ్యర్థులను ఉపసంహరించుకొంది. ఇప్పుడు రాజ్యాంగ పరిషత్ ఎన్నికలలో 29 స్థానాలకు మాత్రమే కమ్యూనిస్టులు పోటీ చేస్తున్నారు.

బర్మా రాజ్యాంగ పరిషత్తుకు 210 మంది ప్రతినిధులు ఎన్నుకోబడతారు. అందులో 182 జనరల్ స్థానాలు. 28 ప్రత్యేక స్థానాలు.

మద్రాసులో 29న సర్వవ్యాప్త సమ్మె

బకింగ్హామ్ మిల్లు సమ్మెపట్ల సానుభూతిగా

మద్రాసు, మార్చి 28

అక్రమ సమ్మెల నిర్బంధ శాసనం బకింగ్హామ్ అండ్ కర్నాటిక్ మిల్లు కార్మికులు అర్థరాత్రి నుండి ఆర్డినెన్సును ప్రతిఘటించ నిర్ణయించారు.

బకింగ్హామ్ మిల్లుల్లోని 14 వేలమంది కార్మికులు మూడు వారాలుగ సమ్మె సాగిస్తున్నారు. ఈ సమ్మెపట్ల సానుభూతిగ రేపు మద్రాసులోని కార్మికులందరూ సర్వవ్యాపిత సమ్మె జరుప నిశ్చయించారు.

'పాకిస్తాన్ ప్రాతిపదికపై సంధి జరగాలి'

ఏక కేంద్రంతో తగాదాలు తప్పవు

రాజ్యాంగ సమస్యపై జిన్నా

బొంబాయి, మార్చి 27

పాకిస్తాన్ ప్రాతిపదికపై సంధి చేసుకోవాలని, భారతదేశం భారతీయులకే ఉండాలని లీగు అధ్యక్షుడు జనాబ్ జిన్నా ప్రకటించాడు. మెమన్ వాణిజ్యమండలివారు జిన్నాకు సన్మానం జరిపారు. అందులో జిన్నా ఇలా ఉపన్యసించాడు:

"దేశంలో చాల అసత్యప్రచారం సాగుతున్నది. ఇతర మతాలవారు ముఖ్యంగా హిందువులు చాలఅపోహలను కల్పిస్తున్నారు. మన మేదో దురూహతో ప్రవర్తిస్తున్నట్లు విష ప్రచారం ఫలితంగా కొందరు అనుమానిస్తున్నారు. మనకు ఏ దురూహలేదు.

"పాకిస్తాన్ కేవలం ముస్లిములకే కాదు. పాకిస్తాన్ అంటే అందరికీ స్వతంత్రం. హిందూ ముస్లిము లిద్దరికీ స్వేచ్ఛ చేకూరాలి. హిందువులంటే నాకు చాల గౌరవముంది. వారికి వారి మతమూ, వేదాంతమూ, గొప్ప సభ్యతా ఉన్నవి. అలాంటివారే ముస్లిములున్నూ. పాకిస్తాన్ కోసం నేను పోరాటం సాగిస్తున్నానంటే భారత స్వతంత్రంకోసమే పోరాడుతున్నానన్నమాట. ఎందుకంటే అదొక్కటే ఆచరణయోగ్యమైన పరిష్కార మార్గం.

"సంయుక్త భారతదేశం అనీ, పార్లమెంటరీ పద్ధతి పాలన అనీ చెప్పే ఆదర్శాలన్నీ పట్టికలకు, ఆచరణ సాధ్యం కానివి. భారతదేశం ఒక దేశమూకాదు, జాతీకాదు. కొన్నిజాతుల సముదాయం.

దేశైక్యతను కోరేవారు బ్రిటిష్‌వారే

"దేశం ఒకటిగా ఉండాలన్న అభిప్రాయాన్ని బ్రిటిష్‌వారే నేర్పారు. మనదేశం విడిపోయినా, ఒకటిగా ఉన్నా బ్రిటిష్ కేం పట్టింది? వారు సంయుక్తభారతదేశమంటూ ఉపన్యసించడ మెందుకు? ఇలా దేశం ఏకంగా ఉంచేనే తమమాట సాగుతుందని బ్రిటిష్‌వారు చూస్తున్నారు. ఏకంగా ఉండా లన్నంతవరకు రక్తపాతం వినాశం తప్పవని వారికి తెలుసు. ఇందుకనే దేశాన్ని వదిలిపోతూ, యుద్ధాన్ని రెచ్చగొడుతున్నారు.

"ఈ పరిస్థితిని పరిశీలించి చూడమని ముస్లిములకు, హిందువులకు విజ్ఞప్తి చేస్తున్నాను. కలసి నమ్మకొని నడవకండి. ఆచరణ సాధ్యమైనదేదో ఆలోచించుదాం. మనం విడిపోవడానికి అంగీకరిద్దాము. మేము పాకిస్తాన్‌లో ఉంటాం. హిందువులు హిందూస్తాన్‌లో ఉంటారు. మనం ఇరుగు పొరుగువారుగా ఉంటాం. బయటివారెవ్వరూ తొక్కలేరు. వ్యాపార వాణిజ్యాలలో అన్నదమ్ముల్లాగా మనం స్నేహంగా ఉందాం. పాకిస్తానంటే ఇదే.

"ముస్లిములను విభజించేందుకు చాల దుబ్బు ఖర్చుపెట్టారు. కాని ఆ పరీక్షలన్నిటికి మనం ఓర్చుకున్నాం. సంయుక్త స్వతంత్రజాతిగా ముస్లిములు లేస్తున్నారు. పాకిస్తాన్ కోసం ఎట్టి త్యాగం చేయడానికైనా వారు సిద్ధంగానే ఉన్నారు. దాన్ని మనం సాధిస్తాం. అంతకన్నా వేరే మార్గం లేదు. పాకిస్తాన్ క్రమంగా అతి సమీపానికి వస్తున్నది.

"కాబట్టి ఇపుడిక సంధి చేసుకుందాం. పాకిస్తాన్‌ను ఇరువురము అంగీకరిద్దాము. కలిసి చాపనలుగా ఉండి సర్వనాశనం చేసుకోవడంకన్నా, వేరుపడి సౌభాగ్యవంతులం కావడం మంచిది. ఇక వేరే గత్యంతరం లేదు.

"కలిసి ఉంటే వినాశమే. వినాశం కావడమెందుకు? సంయుక్త భారతదేశమంటే ఒకజాతి మరొకజాతిపై పెత్తనం సాగించడమే. మూడుఓట్లు హిందువులకు, ఒకఓటు ముస్లింలకు ఉంటుంది. కాబట్టి ఒకజాతి సంఖ్యాబలంతో తన అభిప్రాయాలను రుద్దడానికి వీలవుతుంది.

"ముస్లిములు మైనారిటీ అవడం అర్థంలేనిమాట. సరిహద్దురాష్ట్రంలో అత్యధిక సంఖ్యతో ఉన్న ముస్లింలు మైనారిటీ ఎలా అవగలరు?

"భారత యూనియన్‌ను మనపై రుద్దితే సంఘర్షణ తప్ప, మరేమీ ఫలితం ఉండదు. కాబట్టి విభజన జరిగితే హిందూస్థాన్-పాకిస్తాన్‌లలో రెండిటా స్థిరప్రభుత్వాలు ఏర్పడతాయి. ఈ తగాదాలు, వినాశనం ఎందుకు? రెండుదేశాలూ అన్యోన్యంగా ఉండిపోవచ్చు.

"ఈ రెండు ఉన్నతజాతులూ చాల స్నేహంతో మెలగుతూ భారతదేశం భారతీయులకే గాని మరొకరికి కాదని ప్రపంచానికి వెల్లడిస్తారని నాకు సంపూర్ణ విశ్వాసముంది"

తర్వాత ముస్లిం వర్తకులు తీవ్ర కృషి చేసి వ్యాపార వాణిజ్యాలను అభివృద్ధి చేసుకోవాలని జిన్నాగారన్నారు. విద్యాపరిశ్రమ సంస్థలు ముస్లిములకోసం ఏర్పరచాలన్నారు.

"మీ జాతిని మీరు సమీకరించుకోవాలి. ఇతరులు మనలను మతవాదులనవచ్చు. ఇండియాలో శతాబ్దులుగా మతాలు వున్నవి. ఇంకెన్నో శతాబ్దులు వుంటాయికూడ. వాస్తవ పరిస్థితిని ఎంతత్వరగా గ్రహిస్తే అంతమంచిది"

జనాభా పంపకం జరగాలి

"జనాభా పంపకాన్నిగురించి చాలమంది మాట్లాడుతున్నారు. గాంధీజీ రెండు వారాల క్రితం జనాభా విభజనకు తాను అంగీకరిస్తానన్నాడు. నేను ఈ పంపకాన్ని సూచించినప్పుడు అదే పెద్దనేరమని గగ్గోలు చేశారు.

"నేను గాంధీజీతో 1944 సెప్టెంబరులో సంప్రతించినప్పుడు ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచాయి. గాంధీజీయే ఈఅంశాన్ని తొలుత ప్రస్తావించాడు. నేను ఆలోచించిం తర్వాత పంపకం అవసరమని, అలా జరగాలి; ఈ పంపకం ఏ వ్యక్తిగత సంస్థలో చేయలేమని చెప్పాను.

"నేడున్న పరిస్థితేమిటి? నేడు జరుగుతున్న ఘటనలు కేవలం సూచన మాత్రమైనవే. ముస్లింలు పాకిస్తాన్ ప్రాంతానికి వెళ్ళాలని హిందువులు హిందూస్తాన్‌కు వెళ్ళాలని ప్రయత్నిస్తున్నారు. ఇందువల్ల పాపం లక్షలాదిమంది కష్టపడుతున్నారు.

"పాకిస్తాన్‌లోనే హిందువులు ఉండాలనుకుంటే వారికి లోటుండదు. మైనారిటీలను ఉదారంగా, న్యాయంగా చూస్తాము. ఇస్లాం చరిత్ర పూర్తిగా దీనినే రుజువు చేస్తున్నది. ప్రజాస్వామ్యం లేని ప్రభుత్వాలుండలేవు ప్రజాతంత్ర పద్ధతి ముస్లిముల రక్తంలో నేడుంది. ఇస్లాం అంటేనే న్యాయం.

"నేడు విషమపరిస్థితి ఏర్పడిందని జ్ఞాపకముంచుకోండి. వెంటనే దీనికి పరిష్కరించుకోవాలి. అందులో మనం విఫలులమయితే పరిణామం వినాశకరంగా ఉంటుంది."

మరొక అయిదుగురు మద్రాసు మంత్రులు

నేటి మధ్యాహ్నం ప్రమాణం తీసుకున్నారు

మద్రాసు, మార్చి 28

మద్రాసు మంత్రివర్గంలోకి మరి అయిదుగురిని తీసుకొవడానికి నిశ్చయించారు.

1. డేనియల్ థామస్ (క్రిస్టియన్)
2. వి. కూర్మయ్య (హరిజన్)
3. టి. అవినాశలింగం చెట్టియార్

(వైద్య ముగ్గురు ప్రకాశం మంత్రివర్గంలోని వారే. ఆయనతో అభిప్రాయ భేదాలు వచ్చి రాజీనామా నిచ్చారు.)

4. కళా వెంకటరావు
5. ఎ. బి. శెట్టి

వీరయిదుగురు నేటి మధ్యాహ్నం ప్రమాణం స్వీకరించి, పదవుల పుచ్చుకున్నారు.

మంత్రివర్గ శాఖల పునర్విభజన

5 గురు కొత్త మంత్రులు ప్రమాణం తీసుకొన్నారు

మద్రాసు, మార్చి 28

నేడు 5 గురు కొత్త మంత్రులు రాజభక్తి ప్రమాణం తీసుకొన్నారు. మంత్రివర్గ శాఖలు యీ విధంగా తిరిగి విభజించబడినాయి.

ఓ. పి. రామస్వామిరెడ్డియార్ - ప్రధాని, పబ్లిక్ (శాంతి-భద్రతలు, ఎన్నికలు, కమిషనరు క్రింద వున్న ప్రాంతాల శాఖలుగాక) దేవాదాయాలు, ఖాదీ-ఫిర్కా అభివృద్ధిశాఖలు.

డాక్టరు పి. సుబ్బరాయన్: పోలీసు, శాంతి-భద్రత, న్యాయ, శాసనసభ, హైకోర్టుశాఖలు.

డాక్టరు టి.ఎస్.ఎస్. రాజన్: ఆహారం, మోటారు రవాణా, కార్మికశాఖలు.

ఎమ్. భక్తవత్సలం: పబ్లిక్‌వర్క్సు, ప్లానింగు.

బి. గోపాలరెడ్డి: ఫైనాన్సు, వ్యాపార సమ్మెలు, ఎన్నికలు, కమీషనరు క్రిందవున్న ప్రాంతాలు.

డి. థామస్: మద్యనిషేధం, ఎక్సైజు, గృహ, రిజిస్ట్రేషన్ శాఖలు.

హెచ్. సీతారామరెడ్డి: పరిశ్రమలు, ప్రచురణ శాఖలు.

కె చంద్రమౌళి: స్థానిక ప్రభుత్వం, సహకార శాఖలు.

టి. యస్. అవినాశలింగ చెట్టియార్: విద్య.

కె. మాధవమీనన్: వ్యవసాయం, అడవులు, పశువైద్యం, జైళ్ళు.

కళా వెంకటరావు: లాండ్ రివెన్యూ.

ఎ. బి. శెట్టి: ప్రజారోగ్యం, మందులు.

వి. కూర్మయ్య: హరిజనోద్ధరణ, ఫిషరీ, పింఛోను, గ్రామ సౌభాగ్య శాఖలు.

రైతుల ఇబ్బందులలో సాయపడినందుకు

కమ్యూనిస్టునాయకునిపై నిషేధం

హుబ్లీ, మార్చి 27

కార్వార్ సబ్‌డివిజనల్ మాజిస్ట్రేటు బొంబాయి పోలీసు చట్టం కింద కర్నాటక కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ ఎన్. ఎల్. ఉపాధ్యాయను రాష్ట్రం విడిచిపొమ్మనీ, మద్రాసు రాష్ట్రంలోని ఉడిపిలో వుండమనీ, ఆ నగరానికి ఒక నిర్దిష్టమైన మార్గాన ఒకవారం రోజులలో చేరుకోవాలనీ, ఆజ్ఞ చేశారు. ఈ ఆజ్ఞకు ఆయనచూపినకారణాలివి

కార్వార్ తాలూకాలోని అమాయిక రైతులను పురిగొల్పి భూస్వాములకివ్వవలసిన మక్తాలు ఎగదొక్కించి కల్లోలం కలిగిస్తున్నారట. అప్పులు వేలంవేయకుండా ఎదిరించమని ప్రోత్సహిస్తున్నాడట. అవసరం అయితే ప్రభుత్వాధికారులను విరోధించమని చెపుతున్నాడట.

వరంగల్ జిల్లాపై దాడికి

రిజర్వుపోలీస్ సన్నాహాలు

(మా విలేఖరి)

ఖమ్మంమెట్టు, మార్చి 27

వరంగల్‌జిల్లాలో ప్రజా ఉద్యమంపై దెబ్బగొట్టడానికి నైజాం ప్రభుత్వ సన్నాహాలు పూర్తి అయినట్లుంది. వివిధ ప్రదేశాలకు రిజర్వుదళాలను పంపింది. ఖమ్మంమెట్టుకు 200 మంది రిజర్వుపోలీసులు వచ్చారు. వైరావద్ద వీరికై గుడారాలువేయబడుతున్నాయి. బోనకల్లువద్దకూడా రిజర్వు దించబడింది. వధిరచుట్టు ఉద్యమంబలంగా ఉన్న గ్రామాలపైన, రాయనపేట, గోవిందాపురం మొదలగు ప్రాంతాలపై దాడిచేయనున్నట్లు తెలుస్తుంది.

ఖమ్మం, మధిర తాలూకాలకు సరిహద్దున ఉన్న నందిగామ, తిరువూరు నూజివీడు తాలూకాలలో (బ్రిటిష్ ఆంధ్ర ప్రాంతం) బ్రిటిష్ ప్రభుత్వ సహాయంతో సంయుక్తంగా దాడులు జరుపుతారట. జగ్గయ్యపేట, గోవిందాపురం, చిర్నాము (తెలంగాణా)కు వత్సవాయి ప్రాంతం (నందిగామ తాలూకా) లో సంయుక్తంగాదాడులు జరుపుతారని తెలుస్తున్నది.

గురుదయాళ్‌సింగ్ మంతనాలు

హుజూర్‌నగర్ పోలీస్ అమీన్ గురుదయాళ్‌సింగ్ లింగగిరి వరగణాలపై దాడి చేసిన విషయం పాఠకులకు తెలుసు. ఇతడు బెజవాడ వెళ్ళి సబ్‌కలెక్టర్, పోలీసు సూపరెంటెండెంటులను కలిసికొన్నాడు. తర్వాత గుంటూరుజిల్లా వెళ్ళి నైజాం సరిహద్దు గ్రామాలయిన ... మొదలయిన గ్రామాలకు వెళ్లాడట. ... జరగనున్న దాడులకు గుంటూరు జిల్లా కలెక్టర్ల సూపరెంటెంటుల సహాయం పొందడానికే ఈ మంతనాలు జరిగినట్లు తెలుస్తుంది.

ప్రభుత్వ దుష్ప్రచారం

కమ్యూనిస్టులను అరెస్టు చేయడానికి ప్రజలనేమీ చేయమంటూ నైజాంప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని, గత అనుభవాన్ని బట్టి ఎవ్వరూ నమ్మడంలేదు. నైజాం ప్రభుత్వము దాడి ఎందుకు చేస్తున్నదీ, ప్రజలు ఐక్యంగా తమ నాయకులను రక్షించుకోవలసిందనీ; ఆంధ్రమహాసభ కమ్యూనిస్టుపార్టీలు ప్రజల మధ్యోపదించుతూ ప్రకటనలు చేశాయి.

సోదర తెలంగాణా ప్రజలను అణచడానికి తమ పోలీసు బలగాన్ని ఉపయోగించవలదనీ కాంగ్రెసు మంత్రులను హెచ్చరించవలసిందనీ బ్రిటిష్ ఆంధ్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేశాయి.

కలహకారులమీద కలకత్తాలో కాల్పులు

తుపాకులు, బాష్పవాయువు ప్రయోగం

కలకత్తా, మార్చి 27

కలకత్తా కొట్లాటల పరిస్థితిలో విశేషం మార్పులేదని ప్రభుత్వ ప్రకటన తెలుపుతూంది నేడు కొట్లాటల్లో 6 గురు మరణించారు. 46 గురు గాయపడ్డారు. కలహకారుల మీద పోలీసులు నాలుగుచోట్ల తుపాకులు కాల్చారు. కొన్నిచోట్ల గుంపులను చెదరకొట్టడానికి బాష్పవాయువు ప్రయోగించారు. ఇంతవరకు 200 మందిని అరెస్టుచేశారు. పిన్నటి ప్రదేశాలతోపాటు ఎన్‌టల్లీ, బెలియాఘాట్ ప్రాంతాలలో కర్ఫ్యూ ప్రకటించబడింది.

న్యూఢిల్లీలో

అజ్మీరిగేట్ ప్రాంతంలో నేడు ఒకరు పొడవబడడం చేత ఆ ప్రాంతంలో కర్ఫ్యూ (24గంటల) ప్రకటించారు. అపొడవడం సందర్భంలో 31మ దిని అరెస్టుచేశారు.

లాహోరులో

రాత్రివేళ అమృతసర్‌లో రెండుమతాలవారు చాలాసేపు రాళ్ళు రప్పలతో కొట్టుకొన్నారు. ప్రొద్దుటేవచ్చి ఇళ్ళలో రాళ్ళు కనబడినచోట్ల 26 మందిని అరెస్టు చేశారు.

కాంగ్రాజిల్లాలో ఒక గ్రామంలో కొట్లాట జరిగింది. గ్రామం తగులబెట్టబడింది.

దివానే ప్రజా ప్రతినిధి

కాంగ్రెస్, నరేంద్రమండలి రాజీ ఫలితం

బరోడా, మార్చి 26

సంస్థానప్రజామండలి కోరికలను గంగలో కలిపి కాంగ్రెసు సంస్థానాధిపతులతో రాజీ కుదుర్చుకున్నది. రాజ్యాంగపరిషత్తుకు వెళ్ళనున్న సంస్థాన ప్రతినిధులలో సగంమందిని నిరంకుశ ప్రభువులే నియమించాలని, మిగత సగంమందిని సంస్థాన శాసనసభల్లోని అనధికారసభ్యులు ఎన్నుకోవాలని ఆ రాజీసారాంశము. అందువల్ల ఎలాంటి ప్రజాప్రతినిధి నామదారులు బయలుదేరుతారో అప్పుడే ఒక నిదర్శనం వెలువడింది.

బరోడా పెద్ద ప్రజాతంత్ర బద్ధమైనట్లుగా తాము ప్రత్యేకంగా కాంగ్రెస్ నాయకులతో రాయబారాలు సాగించారు. కడకు పైరాజీయే ఇక్కడా కుదిరింది.

సంస్థానాల శాసనసభలు కేవలం సంకుచితమైన వోటింగు పద్ధతితో-దాదాపు మాటికి ఏ అయిదు మందికో వోటింగు హక్కుంటే బ్రహ్మాండమన్నమాట—ఎన్నుకోబడతాయి. అందులో ఎన్నుకొనబడిన సభ్యులేకాక, నిరంకుశ ప్రభువు నామినేట్ చేసిన అనధికార సభ్యులుకూడ రాజ్యాంగసభ ఎన్నికల్లో పాల్గొనవచ్చునన్నారు.

ఇందుమూలంగా అసలు బరోడా దివానుగారే ప్రజాప్రతినిధి స్థానానికి ఎన్నికలలో నిల్చున్నాడు. సహజంగా జోహుకుంవాలాల సాయంతో ఎన్నుకోబడినాడు.

సంస్థానాల నిరంకుశ ప్రభువులు నియమించబోయే సగంమందేకాక, మిగత సగంమందిక్కూడా ఆ రాజుల దాసులు వస్తారనేందుకు ఇది నిదర్శనం. కాంగ్రెస్ నాయకుల రాజీ సంధా ఇలాంటి దుష్ఫలితాలకు దారితీస్తున్నది.

రాజ్యాంగ సభకై బర్మాలో ఎన్నికలు

రంగూన్, మార్చి 27

కమ్యూనిస్టులకు మంచి పలుకుబడిగల చోట్లలో అంటీ ఫాసిస్టులీగ్ తన అభ్యర్థులను ఉపసంహరించుకొంది. ఇప్పుడు రాజ్యాంగసభ ఎన్నికలలో 29 స్థానాలకు మాత్రమే కమ్యూనిస్టులు పోటీ చేస్తున్నారు.

బర్మా రాజ్యాంగసభకు 210 మంది ప్రతినిధులు ఎన్నుకో బడతారు. అందులో 182 జనరల్ స్థానాలు. 28 ప్రత్యేక స్థానాలు.

Regd. No. 4486 — 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 29-3-47 శనివారం [సంచిక 83

మద్రాసులో 29 న సర్వవ్యాప్త సమ్మె

బకింగ్హామ్ మిల్లు సమ్మెపట్ల సానుభూతిగా

మద్రాసు, మార్చి 28

అక్రమ సమ్మె అని రెప్పగొడుతున్నారనే సాకుతో బకింగ్హామ్ అండ్ కర్నాటక మిల్లు కార్మికులను అర్థాం తరంగా లాకౌటు చేసి ప్రభుత్వం దమనకాండ ఆరంభించి వేసారు.

బకింగ్హామ్ మిల్లుల్లోని 14 వేలమంది కార్మికులు మూడు వారాలుగ సమ్మె సాగిస్తున్నారు. ఈ సమ్మెపట్ల సానుభూతిగ రేపు మద్రాసులోని కార్మికులందరూ సర్వవ్యాపిత సమ్మె జరుప నిశ్చయించారు.

'పాకిస్తాన్ ప్రాతిపదికపై సంధిజరగాలి'

ఏక కేంద్రంతో తగాదాలు తప్పవు

రాజ్యాంగ సమస్యపై జిన్నా

బొంబాయి, మార్చి 27

పాకిస్తాన్ ప్రాతిపదికపై సంధిచేసుకోవాలని, భారతదేశం భారతీయులకే ఉండాలని లీగు అధ్యక్షుడు జనాబ్ జిన్నా ప్రకటించాడు. మెమన్ వాణిజ్యమండలివారు జిన్నాకు సన్మానం జరిపారు. అందులో జిన్నా ఇలా ఉపన్యసించాడు:

"దేశంలో చాల అసత్యప్రచారం సాగుతున్నది. ఇతర మతాలవారు ముఖ్యంగా హిందువులు చాల అపోహలు కల్పిస్తున్నారు. మన మేదో దురూహతో ప్రవర్తిస్తున్నట్లు విషప్రచారం ఫలితంగా కొందరు అనుమానిస్తున్నారు. మనకు ఏ దురూహ లేదు.

"పాకిస్తాన్ కేవలం ముస్లిములకే కాదు. పాకిస్తాన్ అంటే అందరికీ స్వతంత్రం. హిందూ ముస్లిము లిద్దరికీ స్వేచ్ఛ చేకూరాలి. హిందువులంటే నాకు చాల గౌరవముంది. వారికి వారి శాస్త్రమూ, వేదాంతమూ, గొప్ప చరిత్రా ఉన్నవి. అలాంటివారే ముస్లిములున్నా. పాకిస్తాన్ కోసం నేను పోరాటం సాగిస్తున్నానంటే భారత స్వతంత్రం కోసమే పోరాడుతున్నానన్నమాట. ఎందుకంటే అదొక్కటే ఆచరణయోగ్యమైన పరిష్కార మార్గం.

"సంయుక్త భారతదేశం అనీ, పార్లమెంటరీ పద్ధతి పాలన అనీ చెప్పే ఆదర్శాలన్ని పట్టి కలలు, ఆచరణ సాధ్యం కానివి. భారతదేశం ఒక దేశమూ కాదు, జాతీ కాదు. కొన్నిజాతుల సముదాయం.

దేశైక్యతను కోరేవారు బ్రిటిష్‌వారే

"దేశం ఒకటిగా ఉండాలన్న అభిప్రాయాన్ని బ్రిటిష్‌వారే నేర్పారు. మనదేశం విడిపోయినా, ఒకటిగా ఉన్నా బ్రిటన్‌కేం పట్టింది? వారు సంయుక్తభారతదేశమంటూ ఉద్యమించడ మెందుకు? ఇలా దేశం ఏకంగా ఉంచేనే తమమాట సాగుతుందని బ్రిటిష్‌వారు చూస్తున్నారు. ఏకంగా ఉండాలన్నంతవరకు రక్తపాతం వినాశం తప్పవని వారికి తెలుసు. ఇందుకనే దేశాన్ని వదిలిపోతూ, యుద్ధాన్ని రెచ్చగొడుతున్నారు.

"ఈ పరిస్థితిని పరిశీలించి చూడమని ముస్లిములకు, హిందువులకు విజ్ఞప్తి చేస్తున్నాను. కలసి నమ్మకొని నడవకండి. ఆచరణ సాధ్యమైనదేదో ఆలోచించుదాం. మనం విడిపోవడానికి అంగీకరిద్దాము. మేము పాకిస్తాన్‌లో ఉంటాం. హిందువులు హిందూస్తాన్‌లో ఉంటారు. మనం ఇరుగుపొరుగువారుగా ఉంటాం. బయటివారెవ్వరూ అక్కర్లేదు. వ్యాపార వాణిజ్యాలలో అన్నదమ్ముల్లాగా మనం స్నేహంగా ఉందాం. పాకిస్తానంటే ఇదే.

"ముస్లిములను విభజించేందుకు చాల తిప్పలు అల్లుపెట్టారు. కాని ఆ పరీక్షలన్నిటికి మనం నిలబడ్డాం. సంయుక్త స్వతంత్రతాలిగా ముస్లిములు వేడుతున్నారు. పాకిస్తాన్ కోసం ఎట్టి త్యాగం చేయడానికైనా వారు సిద్ధంగానే ఉన్నారు. దాన్ని మనం సాధిస్తాం. అంతకన్నా వేరే మార్గం లేదు. పాకిస్తాన్ క్రమంగా అతి సమీపానికి వస్తున్నది.

"కాబట్టి ఇపుడిక సంధిచేసుకుందాం. పాకిస్తాన్‌ను ఇరువురము అంగీకరిద్దాము. కలిసి బానిసలుగా ఉండి సర్వ నాశనం చేసుకోవడంకన్నా, వేరుపడి సౌభాగ్యవంతులం కావడం మంచిది. ఇక వేరే గత్యంతరం లేదు.

"కలిసి ఉంటే వినాశమే. వినాశం కావడమెందుకు? సంయుక్త భారతదేశమంటే ఒకజాతి మరొక జాతిపై పెత్తనం సాగించడమే. మూడు ఓట్లు హిందువులకు, ఒకవోటు ముస్లింలకు ఉంటుంది. కాబట్టి ఒకజాతి పశుబలంతో తన అభిప్రాయాలను రుద్దడానికి వీలవుతుంది.

"ముస్లిములు మైనారిటీ అవడం అర్థం లేనిమాట. సరిహద్దురాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఉన్న ముస్లింలు మైనారిటీ ఎలా అవగలరు?

"భారత యూనియన్‌ను మనపై రుద్దితే సంఘర్షణ తప్పదు. మరేమీ ఫలితం ఉండదు. గాబట్టి విభజన జరిగితే హిందూస్తాన్-పాకిస్తాన్‌లలో రెండిటా స్థిరప్రభుత్వాలు ఏర్పడతాయి. ఈ తగాదాలు, వినాశనం ఎందుకు? రెండుదేశాలూ అన్యోన్యంగా ఉండిపోవచ్చు.

"ఈ రెండు ఉన్నతజాతులూ చాల స్నేహంతో మెలగుతూ భారతదేశం భారతీయులకే గాని మరొకరికి కాదని ప్రపంచానికి వెల్లడిస్తారని నాకు సంపూర్ణ విశ్వాసముంది."

తర్వాత ముస్లిం వర్తకులు తీవ్ర కృషి చేసి వ్యాపార వాణిజ్యాలను అభివృద్ధి చేసుకోవాలని జిన్నాగారన్నారు. విద్యాపరిశ్రమ సంస్థలు ముస్లిములకోసం ఏర్పరచాలన్నారు.

"మీ జాతిని మీరు సమీకరించుకోవాలి. ఇతరులు మనలను మతవాదులనవచ్చు. ఇండియాలో శతాబ్దులుగా మతాలు వున్నవి. ఇంకెన్నో శతాబ్దులు వుంటాయికూడ. వాస్తవ పరిస్థితిని ఎంతత్వరగా గ్రహిస్తే అంత మంచిది"

జనాభా పంపకం జరగాలి

"జనాభా పంపకాన్నిగూర్చి చాలమంది మాట్లాడుతున్నారు. గాంధీజీ రెండు వారాల క్రితం జనాభా విభజనకు తాను అంగీకరిస్తానన్నాడు. నేను ఈ పంపకాన్ని సూచించినప్పుడు అదే పెద్దనేరమని గల్లంతుచేశారు.

"నేను గాంధీజీతో 1944 సెప్టెంబరులో సంప్రతించినప్పుడు ఉత్తరప్రత్యుత్తరాలు నడిచాయి. గాంధీజీయే ఈ అంశాన్ని లేవదీసి ప్రస్తావించాడు. నేను ఆలోచించిన తర్వాత పంపకం అవసరమని, అలా జరగాలంటే ఈ పంపకం ఏ వ్యక్తిగత సంస్థలో చేయలేమని చెప్పాను.

"నేడున్న పరిస్థితేమిటి? నేడు జరుగుతున్న ఘటనలు కేవలం సూచన మాత్రమైనవే. ముస్లింలు పాకిస్తాన్ ప్రాంతానికి వెళ్ళాలని హిందువులు హిందూస్తాన్‌కు వెళ్ళాలని ప్రయత్నిస్తున్నారు. ఇందువల్ల సామరస్యం లేదని కనిపిస్తున్నది.

"పాకిస్తాన్‌లోనే హిందువులు ఉండాలనుకుంటే వారికి తోడ్పడతాము. మైనారిటీలను ఉదారంగా, న్యాయంగా చూస్తాము. ఇస్లాం చరిత్ర పూర్తిగా దీనినే రుజువు చేస్తున్నది. ప్రజాభిమానంలేని ప్రభుత్వాలుండలేవు ప్రజాతంత్ర పద్ధతి ముస్లిముల రక్తంలో నేఉంది. ఇస్లాం అంటేనే న్యాయం.

"నేడు విషమపరిస్థితి ఏర్పడిందని జ్ఞాపకముంచుకోండి వెంటనే దీనికి పరిష్కారించుకోవాలి. అందులో మనం విఫలమయితే ఫలితం వినాశకరంగా ఉంటుంది."

మరొక అయిదుగురు మద్రాసు మంత్రులు

నేటి మధ్యాహ్నం ప్రమాణం తీసుకున్నారు

మద్రాసు, మార్చి 28

మద్రాసు మంత్రివర్గంలోకి మరి అయిదుగురిని తీసుకొనడానికి నిశ్చయించారు.

1. డేనియల్ థామస్ (క్రిస్టియన్)
2. వి. కూర్మయ్య (హరిజన్)
3. టి. అవినాశలింగం చెట్టియార్

(పై ముగ్గురు ప్రకాశం మంత్రివర్గంలోని వారే. ఆయనతో అభిప్రాయ భేదాలు వచ్చి రాజీనామా నిచ్చారు.)

4. కళా వెంకటరావు
5. ఎ. బి. చెట్టి

వీరయిదుగురు నేటి మధ్యాహ్నం ప్రమాణం స్వీకరించి, పదవుల పుచ్చుకున్నారు.

మంత్రివర్గ శాఖల పునర్విభజన

5 గురు కొత్త మంత్రులు ప్రమాణం తీసుకొన్నారు

మద్రాసు, మార్చి 28

నేడు 5 గురు కొత్త మంత్రులు రాజభక్తి ప్రమాణం తీసుకొన్నారు. మంత్రివర్గ శాఖలు యీ విధంగా తిరిగి విభజించబడినాయి.

ఓ. పి. రామస్వామిరెడ్డియార్ - ప్రధాని, పబ్లిక్ (శాంతి-భద్రతలు, ఎన్నికలు, కమిషనరు క్రింద వున్న ప్రాంతాల శాఖలుగాక) దేవాదాయాలు, ఖాదీ-ఫిర్కా అభివృద్ధిశాఖలు.

డాక్టరు పి. సుబ్బరాయన్: పోలీసు, శాంతి-భద్రత, న్యాయ, శాసనసభ, హైకోర్టుశాఖలు.

డాక్టరు టి.ఎస్.ఎస్. రాజన్: ఆహారం, మోటారు రవాణా, కార్మికశాఖలు.

ఎమ్. భక్తవత్సలం: పబ్లిక్‌వర్క్సు, ప్లానింగు.

బి. గోపాలరెడ్డి: ఫైనాన్సు, వ్యాపార పన్నులు, ఎన్నికలు, కమీషనరు క్రిందవున్న ప్రాంతాలు.

డి. థామస్: మద్యనిషేధం, ఎక్సైజు, గృహ, రిజిస్ట్రేషన్ శాఖలు.

హెచ్. సీతారామరెడ్డి: పరిశ్రమలు, ప్రచురణ శాఖలు.

కె చంద్రమౌళి: స్థానిక ప్రభుత్వం, సహకార శాఖలు.

టి. యస్. అవినాశలింగ చెట్టియార్: విద్య.

కె. మాధవమీనన్: వ్యవసాయం, అడవులు, పశువైద్యం, జైళ్ళు.

కళా వెంకట్రావు: లాండ్ రివెన్యూ.

ఎ. బి. చెట్టి: ప్రజారోగ్యం, మందులు.

వి. కూర్మయ్య: హరిజనోద్ధరణ, పిషరీ, సింకోనా, గ్రామ సౌభాగ్య శాఖలు.

రైతుల ఇబ్బందులలో సాయపడినందుకు

కమ్యూనిస్టునాయకునిపై నిషేధం

హుబ్లీ, మార్చి 27

కార్వార్ సబ్‌డివిజనల్ మాజిస్ట్రేటు బొంబాయి పోలీసు అక్టు క్రింద కర్నాటక కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ ఎన్. ఎల్. ఉపాధ్యాయను రాష్ట్రం విడిచిపొమ్మనీ, మద్రాసు రాష్ట్రంలోని ఉడిపిలో ఉండమనీ, ఆ నగరానికి ఒక నిర్దిష్టమైన మార్గాన ఒకి వారంరోజులలో చేసుకోవాలనీ, ఆజ్ఞలు చేశారు. ఈ ఆజ్ఞకు ఆయనచూపినకారణాలివి

కార్వార్ తాలూకాలోని అమాయిక రైతులను పురిగొల్పి భూస్వాములకివ్వవలసిన మక్తాలు ఎగదొక్కించి కల్లోలం కలిగిస్తున్నారట. అప్పులు వేలంవేయకుండా నిరోధించమని ప్రోత్సహిస్తున్నాడట. అవసరం అయితే ప్రభుత్వాధికారులను విరోధించమని చెప్తున్నాడట.

వరంగల్‌జిల్లాపై దాడికి

రిజర్వుపోలీస్ సన్నాహాలు

(మా విలేఖరి)

అమ్మంపేట్టు, మార్చి 27

వరంగల్‌జిల్లాలో ప్రజా ఉద్యమంపై దెబ్బగొట్టడానికి నైజాం ప్రభుత్వ సన్నాహాలు పూర్తి అయినట్లుంది. వివిధ ప్రదేశాలకు రిజర్వుదళాలను పంపింది. ఖమ్మంమెట్టుకు 200 మంది రిజర్వుపోలీసులు వచ్చారు. వైరావద్ద వీరికై గుడారాలువేయబడుతున్నాయి. బోనకల్లువద్దకూడా రిజర్వు దించబడింది. మధిరచుట్టు ఉద్యమంబలంగా ఉన్న గ్రామాలపైన, రాయనపేట, గోవిందాపురం మొదలగు ప్రాంతాలపై దాడిచేయనున్నట్లు తెలుస్తుంది.

ఖమ్మం, మధిర తాలూకాలకు సరిహద్దున ఉన్న నందిగామ, తిరువూరు నూజివీడు తాలూకాలలో (బ్రిటిష్ ఆంధ్ర ప్రాంతం) బ్రిటిష్ ప్రభుత్వ సహాయంతో సంయుక్తంగా దాడులు జరుపుతారట. జగ్గయ్యపేట, గోవిందాపురం, చిర్నాము (తెలంగాణా)కు వత్సవాయి ప్రాంతం (నందిగామ తాలూకా) లో సంయుక్తంగాదాడులు జరుపుతారని తెలుస్తున్నది.

గురుదయాళ్‌సింగ్ మంతనాలు

హుజూర్‌నగర్ పోలీస్ అమీన్ గురుదయాళ్‌సింగ్ లింగగిరి పరగణాలపై దాడి చేసిన విషయం పాఠకులకు తెలుసు. ఇతడు బెజవాడ వెళ్ళి సబ్‌కలెక్టర్ను సూపరెంటెండెంటును కలిసికొన్నాడట. తర్వాత గుంటూరుజిల్లా వెళ్ళి సరిహద్దు గ్రామాలయిన మొదలయిన గ్రామాలకు వెళ్లాడట. జరగనున్న దాడులకు గుంటూరుజిల్లా కలెక్టర్ల సూపరెంటెండెంటుల తోడ్పాటు పొందడానికే ఈ మంతనాలు జరిగినట్లు తెలుస్తుంది.

ప్రభుత్వ దుష్ప్రచారం

కమ్యూనిస్టులను అరెస్టు చేయడానికి ప్రజలనేమీ చేయమంటూ నైజాం ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని గత అనుభవాన్ని బట్టి ఎవ్వరూ నమ్మడంలేదు. నైజాం ప్రభుత్వము దాడి ఎందుకు చేస్తూన్నదో, ప్రజలు ఐక్యంగా తమ నాయకులను రక్షించుకోవలసిందనీ ఆంధ్రమహాసభ కమ్యూనిస్టుపార్టీలు ప్రజలను మద్దతునిస్తూ ప్రకటనలు చేశాయి.

సోదర తెలంగాణా ప్రజలను అణచడానికి తమ పోలీసు బలగాన్ని ఉపయోగించవలదనీ కాంగ్రెసు మంత్రులను హెచ్చరించవలసిందిగా బ్రిటిష్ ఆంధ్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేశాయి.

కలహకారులమీద కలకత్తాలో కాల్పులు

తుపాకులు, బాష్పవాయువు ప్రయోగం

కలకత్తా, మార్చి 27

కలకత్తా కొట్లాటల పరిస్థితిలో విశేషం మార్పులేదని ప్రభుత్వ ప్రకటన తెలుపుతూంది. నేడు కొట్లాటల్లో 8 గురు మరణించారు. 46 గురు గాయపడ్డారు. కలహకారుల మీద పోలీసులు నాలుగుచోట్ల తుపాకులు కాల్చారు. కొన్నిచోట్ల గుంపులను చెదరకొట్టడానికి బాష్పవాయువు ప్రయోగించారు. ఇంతవరకు 200 మందిని అరెస్టుచేశారు. పిన్నటి ప్రదేశాలతో పాటు ఎన్‌టల్లీ, బెలియాఘాట్ ప్రాంతాలలో కర్ఫ్యూ ప్రకటించబడింది.

న్యూఢిల్లీలో

అజ్మీరిగేట్ ప్రాంతంలో నేడు ఒకరు పొడవబడడం చేత ఆ ప్రాంతంలో కర్ఫ్యూ (24గంటల) ప్రకటించారు. అపొడవడం సందర్భంలో 31 మ దిని అరెస్టు చేశారు.

లాహోరులో

రాత్రివేళ అమృతసర్‌లో రెండుమతాలవారు చాలాసేపు రాళ్ళు రప్పలతో కొట్టుకొన్నారు. ప్రొద్దుటేవచ్చి ఇళ్ళలో రాళ్ళు కనబడినచోట్ల 28 మందిని అరెస్టు చేశారు.

కాంగ్రాజిల్లాలో ఒక గ్రామంలో కొట్లాట జరిగింది. గ్రామం తగులం పెట్టబడింది.

దివానే ప్రజా ప్రతినిధి

కాంగ్రెస్, నరేంద్రమండలి రాజీ ఫలితం

బరోడా, మార్చి 28

సంస్థానప్రజామండలి కోరికలను గంగలో కలిపి కాంగ్రెసు సంస్థానాధిపతులతో రాజీ కుదుర్చుకున్నది. రాజ్యాంగసభకు వెళ్ళనున్న సంస్థాన ప్రతినిధులలో సగంమందిని నిరంకుశ ప్రభువులే నియమించాలని, మిగత సగంమందిని సంస్థాన శాసనసభల్లోని అనధికారసభ్యులు ఎన్నుకోవాలని ఆ రాజీసారాంశము. అందువల్ల ఎలాంటి ప్రజాప్రతినిధి నామధారులు బయలుదేరుతారో అప్పుడే ఒక నిదర్శనం వెలువడింది.

బరోడా పెద్ద ప్రజాతంత్ర బద్ధమైనట్లుగా తాము ప్రత్యేకంగా కాంగ్రెస్ నాయకులతో రాయబారాలు సాగించారు. కడకు పైరాజీయే ఇక్కడా కుదిరింది.

సంస్థానాల శాసనసభలు కేవలం సంకుచితమైన వోటింగు పద్ధతితో-దాదాపు మొత్తానికి ఏ అయిదు మందికో వోటింగు హక్కుంటే బ్రహ్మాండమన్నమాట—ఎన్నుకోబడతాయి. అందులో ఎన్నుకొనబడిన సభ్యులేకాక, నిరంకుశ ప్రభువు నామినేట్ చేసిన అనధికార సభ్యులకూడ రాజ్యాంగసభ ఎన్నికల్లో పాల్గొనవచ్చునన్నారు.

ఇందుమూలంగా అసలు బరోడా దివానుగారే ప్రజాప్రతినిధి స్థానానికి ఎన్నికలో నిల్చున్నాడు. సహజంగా జోహూకుంవాలాభిప్రాయంతో ఎన్నుకోబడినాడు.

సంస్థానాల నిరంకుశ ప్రభువులు నియమించబోయే సగంమందేకాక, మిగత సగం మందికూడా ఆ రాజాల దాసులు కాబోతారనేందుకు ఇది నిదర్శనం. కాంగ్రెస్ నాయకుల రాజీ వంటి ఇలాంటి దుష్ఫలితాలకు దారితీస్తున్నది.

Microfilmed from photocopy

ప్రజాశక్తి

1947 మార్చి 29 : శనివారం

మద్రాసును చీల్చడానికి బ్రిటిష్ ప్లాను

బి. యన్. రావు ప్రణాళికలోని మోసం

స్వతంత్రభారతిలో విశాలాంధ్ర ప్రజారాజ్యమే ఆంధ్రుల వాంఛ

పరిపాలనా సౌలభ్యంకోసం రాష్ట్రాలను విభజించే విషయంలో ప్రజాపరిషత్తు సభ్యులకు సర్ బి. యన్. రావు కొన్ని రహస్య సూత్రాలను పంపారని 22 వ తేదీ ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి వ్రాసిన ఒక వ్యాసాన్ని ప్రకటించింది. కొత్తగా కేవలం భాషా ప్రయుక్త రాష్ట్రాలను నిర్మించకుండానే ...

... కాన్ని క్లుప్తంగా యిచ్చాము. ప్లానులో మద్రాసు రాష్ట్ర విభజన వుంది, కాని ప్రజలు కోరుతున్న భాషావయుక్త రాష్ట్రాలు లేవు.

దీనివల్ల తెలుగు, తమిళ, కన్నడ, కేరళ జాతీయ తగాదాలు అలాగే వుంటాయి. గవర్నరు సర్వాధికారిగా వుంటాడు. విభేదాలను రెచ్చకొడుతూ తాను పెత్తనం చెలాయించుతాడు.

... కాంగ్రెసునాయకులు యీ ప్రణాళికను ... బి. యన్. రావు ప్రణాళికను కేవలం ఏకో ప్రభుత్వోద్యోగి తయారుచేసిన కేవలం ప్లానుగా విస్మరించడానికి వీలులేదు. ...

మద్రాసురాష్ట్ర విభజన

"ప్రస్తుతం మద్రాసు రాష్ట్రానికి వున్న సరిహద్దులలో అది ఒకేరాష్ట్రంగా వ్యవహరింపబడుతుంది." అని బి. యన్. రావు ప్రణాళిక తెలుపుతూంది.

(1) రాష్ట్రీయ ప్రభుత్వ కార్యక్రమ నిర్వహణ సులభంగా నడిచిపోయేందుకు దాను రెండు ఉపరాష్ట్రాలుగా విభజింపబడుతుంది. [1] ఉత్తర మండలం [2] దక్షిణ మండలం [3] ప్రస్తుతం మద్రాసు జిల్లా ... ప్రాంతంగా వ్యవహరించబడుతుంది.

(2) ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క శాసనసభ, ఒక్కొక్క మంత్రివర్గం వుంటుంది.

(3) మద్రాసుకు సమిష్టి శాసనసభ వుంటుంది. దీనిలో ఉత్తర-దక్షిణ మండలాలనుండి సమంగా ఎన్నుకోబడిన ప్రతినిధులు, మద్రాసు ప్రతినిధులు సభ్యులుగా వుంటారు.

(4) మద్రాసు ప్రాంతానికి సమిష్టి మంత్రివర్గం వుంటుంది. దానిలో రెండు మండలాలకు సమాన ప్రాతినిధ్యం వుండి, మద్రాసు జిల్లా ప్రతినిధికూడ ఒకడుంటాడు.

పరిపాలనాధికారి గవర్నరే

(5) ఉభయ మండలాలకు, మద్రాసు ప్రాంతానికికూడ పరిపాలనాధికారిగా గవర్నరే వుంటాడు. ...

(6) మండలాలు తమకు యిష్టం వచ్చిన ...

బానిస రాజ్యాంగం

సర్ బి. యన్. రావు ప్రణాళిక ...

ఆంధ్రుల కోర్కె నెరవేరదు

1945 డిసెంబరులో మద్రాసు ప్రభుత్వ అడ్వైజరు సర్ స్ప్రాటికూడ యిలాంటి సలహానే యిచ్చాడు. 1946 ఆగస్టు ప్రాంతంలో ఆంధ్రపత్రికలో బి.యన్. రావు సూచనలని, యీనాటి ప్లానే ప్రకటించబడింది. ఆంధ్ర ప్రజలు, పత్రికలు ఈ దొంగ ప్లానును ఖండించాయి.

ఆంధ్రుల రాష్ట్రవాంఛ యీనాటిది కాదు. 1913లో బాపట్లలో జరిగిన ప్రథమ ఆంధ్రమహాసభలో, మొదటిసారి ప్రత్యేకరాష్ట్రం ఆంధ్రుల అభ్యుదయానికి అవసరమని ఎలుగెత్తి చాటారు. అప్పటినుండి ఆందోళన చేస్తూనే వున్నారు.

రాజకీయ పార్టీలన్నీ భాషాప్రయుక్త రాష్ట్రాల సిద్ధాంతాన్ని అంగీకరించాయి. ...

కమ్యూనిస్టుపార్టీ ఆశయం

...

విశాలాంధ్ర ఆంధ్రులవాంఛ

మద్రాసురాష్ట్రంలోని ఆంధ్రులంతా బ్రిటిష్ ...

రాయలసీమకు విద్యుచ్ఛక్తి

మద్రాసు, మార్చి 26

రాయలసీమకు విద్యుచ్ఛక్తిని అధికంగా అందచేయడానికిగాను మద్రాసు ప్రభుత్వం 50 లక్షల రూపాయలు ఖర్చు పెట్టనిశ్చయించింది. ఇందుకుగాను జోగ్ ఫాల్స్ హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమునుండి తయారయ్యే విద్యుచ్ఛక్తిని మైసూరు ప్రభుత్వంనుండి మద్రాసు ప్రభుత్వం కొంటుంది. దీనిని తుంగభద్రా, హాస్పేట, గుంతకల్లు, ఆదోని లకును మున్నగు చోట్లకు సరఫరాచేస్తారు.

కర్నూల్ థర్మల్ స్కీమును కూడ ప్రభుత్వమే తీసికొని నిర్వహిస్తుంది. కర్నూలు మున్సిపల్ పవర్‌హౌస్‌లో కొత్త "జనరేటింగ్ సెట్లు" స్థాపించబడతాయి.

తుంగభద్ర హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము పూర్తి అయితే యితర ప్రభుత్వాలనుండి విద్యుచ్ఛక్తి కొనవలసిన అవసరం ఉండదు.

గుడ్డ పంపకంలో గ్రామకమిటీ అక్రమం

కొమరోలు, మార్చి 21

కర్నూలు జిల్లా కొమరోలు గ్రామానికి 2 వేగజాల మిల్లుగుడ్డ కోటావచ్చింది. కాని ఆహారకమిటీ సభ్యులు ఈ గుడ్డ గ్రామస్థులందరికీ పంచకుండా దాదాపు సగం వరకు తమకూ, తమఆప్తులకూ పెట్టుకుని మిగతాది మాత్రం పంచారు. ఇందువల్ల మనిషికి ఒక అర్ధగజంకంటే ఎక్కువ గుడ్డ రానందున ప్రజలు డీలరుతో ఘర్షణ కూడ పడ్డారు. డీలరుపైన, కమిటీపైన అధికారులు చర్య తీసికోవాలని ప్రజలు కోరుతున్నారు.

స్వతంత్ర భారతదేశమే మీకు సర్వసౌకర్యాలు సమకూరుస్తుంది

ఆంధ్ర మహిళలకు 'ఓల్గా' సందేశం

బెజవాడలో ప్రపంచ యువజన ప్రతినిధులకు స్వాగతసమయంలో

బెజవాడ, మార్చి 22

ప్రపంచ యువజన సమితి రాయబార వర్గం మన భారతదేశంలో సంచారం చేసే సందర్భంలో యీనెల 19వ తేదీ రాత్రి బెజవాడ వచ్చారు.

20 తేదీ చినఓగిరాలలో జరిగిన కృష్ణా జిల్లా యువజన మహాసభకు వెళ్ళి అచ్చట 50 వేల మహాసభలో ఉపన్యసించారు.

21వ తేదీన బెజవాడలో ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘం, యువజనసమితి సభ్యులకు రామమోహన గ్రంథాలయంలో తేనీటివిందు ఏర్పాటు చేశారు.

సమావేశానికి సుమారు రెండువందల స్త్రీలు వచ్చారు.

ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘ అధ్యక్షురాలు డాక్టరు అచ్చమాంబగారు సమావేశానికి అధ్యక్షత వహించుతూ, రాయబారవర్గ సభ్యులను పరిశీలకులకు ఎరుకపర్చి, ఆంధ్రమహిళల తరపున వారికి స్వాగతపత్రం సమర్పించారు.

ఆ రాయబారవర్గములో స్త్రీ సభ్యురాలైన ఓల్గా ఉపన్యసించుతూ, మహిళలకు యిలా సందేశంయిచ్చారు.

"నేను ప్రపంచంలో 63 దేశాలలోని యువతులు, పిల్లలయొక్క సందేశాన్ని ... మీకందచేస్తున్నాను. ... యుగోస్లావియా ... కొద్ది దేశాల్లో మినహా ... దేశాలలో స్త్రీలు, పురుషులతోపాటు ... విధాల సమానంగా పరిగణించబడడం ... ముఖ్యంగా భారతదేశంలో మేము ... సర్పిన ఈ కొద్దికాలంలో స్త్రీలు ... సంఘ సమానత్వంలోనూ, ఆర్థిక ... దాల వెనుకబడి దుర్భరమైన జీవి... గడుపుతున్నట్లుగా చూశాం. ... తమ పిల్లలను వీపుకు కట్టుకొని 8, 9 గంటలు పనిచేస్తున్నప్పటికీ, ... మీ స్వతంత్రపోరాటంలో మేము ... అండగాఉంటామని ప్రపంచ యువజన ... తరపున వాగ్దానం చేస్తున్నాం."

తరువాత అభివందనాలతో సభ ముగిసింది.

పదవీ వ్యామోహంలోని మహత్తు

గవర్నరు - కృపాలినీ మంతనాలు

'నాపై జరిగిన కుట్ర' అంటూ మాజీ ప్రధాని శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు మద్రాసు అసెంబ్లీలో దీర్ఘమైన ప్రకటన చేశారు. ... పైన విశ్వాసం లేదని అలజడి బయలుదేరింది జనవరి నెలలోనే. అటు మద్రాసు గవర్నరుగారిముందు ప్రకాశంగారికి బొగత్తలు ...

... అనుకుంటారేమో. ఆ వార్తనే యింకా కొద్ది చదివితే మీకే బోధపడుతుంది. పాఠకుల ఉపయోగం నిమిత్తం ఆంధ్రప్రభ నుండి ఉదహరించుతున్నాను —

"ప్రజాసముదాయ శ్రేయస్సుకై అన్ని రంగాలలోనూ కాంగ్రెసు ఇతోధిక కృషి సాగించడంద్వారా దేశంలో కమ్యూనిస్టుల ప్రాబల్యాన్ని నిరోధించవలసిన అవశ్యకతను వివరిస్తూ, ప్రత్యేకంగా ప్రస్తుతం కమ్యూనిస్టులకు కార్మికవర్గాలలో అత్యధిక ప్రాబల్యం వున్నదనీ, అందుచేత కార్మిక వర్గాలలో కాంగ్రెసు అధిక ప్రచారం సాగించవలసి వుంటుందనీ ఈ సందర్భంలో మద్రాసు గవర్నరుకు ఆచార్య కృపాలినీ చెప్పినట్లు తెలుస్తున్నది.

"రాష్ట్రపతి కృపాలినీ అభిప్రాయంతో ...

ప్రజారక్షణ చట్టఫలితమే చిలకలూరిపేట కాల్పులు

కార్మికులకు రాష్ట్రట్రేడ్‌యూనియన్ హెచ్చరిక

బెజవాడ, మార్చి 26

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ క్రింది ప్రకటనను చేస్తున్నది:

ప్రకాశంగారు ప్రజాఉద్యమంపైన ప్రయోగించిన ప్రజారక్షణశాసనం, చిలకలూరిపేట ... యూనియన్ ప్రెసిడెంటు వెల్లంకి వెంకటేశ్వరరావుగారిలా ప్రకటించుచున్నారు.

1946 సం॥ ఆగస్టు 1వ తారీఖునుండి అదనపుకాలం పనికి రెట్టింపుజీతం ఇవ్వాలని ఇండియా గవర్నమెంటు ఫ్యాక్టరీచట్టాన్ని ...

... ప్రయోగించారంటే, కాంగ్రెసు మంత్రులు ప్రవేశపెట్టిన ప్రజారక్షణ శాసనం యజమానులకు పోలీసు అధికారులకు ప్రసాదించిన అమితధైర్యం, ప్రోత్సాహం ఫలితమే. ప్రజారక్షణ శాసనంచేసేది ప్రజారక్షణకాదు. యజమానుల లాభాలరక్షణ, వారి క్రూరదోపిడీ విధానరక్షణ.

అక్రమంగా, అకారణంగా కార్మికులపైన కాల్పులు జరిపిన పోలీసు అధికార్లపై కాంగ్రెసు మంత్రివర్గం వెంటనే తీవ్ర చర్య తీసుకోవాలి. కాల్పులవల్ల గాయపడినవారి కుటుంబాలకు నష్టపరిహారాన్ని యివ్వాలి. కార్మికులు కోరిన జీతం హెచ్చింపు మొదలైన కోర్కెలను, వెంటనే యజమానులచేత అంగీకరింపచేసి అమలు జరిపించాలి.

కార్మిక సంఘాలన్నీ వెంటనే సభలు, వూరేగింపులు జరిపి యజమానుల వైఖరినీ, పోలీసు కాల్పులనూ, వీటికి మూలకారణమైన ప్రజారక్షణ శాసనాన్ని ఖండించాలి. ... కాంగ్రెసు మంత్రివర్గం వెంటనే నెరవేర్చాలని కోరాలి. ఈ తీర్మానాలు మద్రాసు మంత్రివర్గంలోని హోమ్ శాఖ మంత్రి సుబ్బరాయన్‌గారికి, కార్మిక మంత్రి, రాజన్‌గారికి పంపించండి. కార్మికుల సమ్మెనిధికి విరాళాలు పంపండి.

చుండూరు వెంకటరెడ్డి కంపెనీలో పచ్చిమోసం

కార్మికులడబ్బు ఎగగొట్టడానికిదగా

బెజవాడ, మార్చి 26

బెజవాడ ఇంజనీరింగువర్కర్సు యూని...

కోర్టు ఆఫ్ ఎంక్వైరీ రిపోర్టు ప్రకటించాలి

బెజవాడ తోళ్ళకార్మికుల తీర్మానం

బెజవాడ, మార్చి 25

బెజవాడ టానరీవర్కర్సు జనరల్‌బాడీ సమావేశము ది 25-3-47 తేదీన యూనియను వైస్‌ప్రెసిడెంటుగారైన పల్లె ఆనందం అధ్యక్షతను జరిగెను.

మద్రాసు గవర్నమెంటు తోళ్ళకార్మికుల పరిస్థితులు పరిశీలించుటకు నియమించిన కోర్టు ఆఫ్ యంక్వైరీ, సాక్ష్యములు సేకరించి ఇప్పటికి సుమారు 4 నెలలు అయినను యింతవరకు ప్రకటించనందుకు నిరసన తెలుపుతూ, వెంటనే ప్రకటించవలసినదిగా కోరబడింది.

తోళ్ళషాపులకు ఫ్యాక్టరీఆక్టు వర్తిస్తుందని ప్రకటించినప్పటికీ, ఇంతవరకు ఫ్యాక్టరీ ఆక్టు అమలుజరుగుటలేదు. ఈ విషయము లేబరుకమీషనరు, ఫ్యాక్టరీ ఇనస్పెక్టరుకు ఎన్నిసార్లు మెమోరాండములద్వారా విన్నవించుకొన్నా యజమానులమీద చర్య తీసుకోలేదు. ఇప్పటికైనా వెంటనే ఫ్యాక్టరీఆక్టు ప్రకారం వారంశెలవులు, అదనపు పనికి రెట్టింపుజీతం, మందిపీడ్సు, ల్యాట్రిన్, మంచినీళ్లు, స్నానములు చేయుటకునూనె, సబ్బులు, చేతులకు, కాళ్ళకు గ్లౌజులు, ముక్కురక్షణకు గుడ్డ యివ్వాలని తీర్మానించింది.

వ్యవసాయ కూలీల కనీస కోర్కెలు

తాలూకా సభలలో తీర్మానాలు

తణుకు, మార్చి 24

ది 22-3-47 శనివారం పశ్చిమగోదావరి జిల్లా తణుకు తాలూకా వ్యవసాయకూలీ వర్కర్ల సమావేశం, మల్లిడి వీరారెడ్డిగారి అధ్యక్షతను ఏలేటిపాడులో జరిగింది. సమావేశంలో ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీసంఘ సహాయకార్యదర్శి వెక్కంటి నరసింహారావు గారు వ్యవసాయ కూలీలు తమ సంఘాలను సంఘటిత పర్చుకోవలసిన కర్తవ్యం గూర్చి, కనీసపు కోర్కెల గూర్చి ప్రచారం చేయవలసిన అవశ్యకతనుగూర్చి ఉపన్యసించారు.

నర్సాపురం తాలూకా కూలీ ప్రతినిధులసభ

హరిజనులపై గ్రామమునసబు కక్ష

... ఈచెరువును అక్రమించాలని తన నౌకర్లయిన గ్రామతలాఖలతో ఈచెరువుకు తామే బ్రస్టీలమనీ, ఎన్నికలు జరగడానికి వీలులేదనీ జిల్లామున్సిఫుకోర్టులో దావా తెప్పించారు. మునసబు, అతనితమ్ముడు సాక్ష్యం చెప్పారు. తలారులకు చెరువుపై హక్కులేదనీ, హరిజనులంతా కలిసి యిష్టమయిన పాలకవర్గాన్ని ఎన్నుకోవచ్చనీ కోర్టులో 12-3-1947 తేదీన తీర్పుచెప్పారు. మునసబు స్వలాభంకోసం పన్నిన కుతంత్రాలే దావాకు కారణమని తీర్పులోవుంది.

అయినా మునసబు హరిజనులను బాధించడము మానలేదు. హరిజనులంతా కలిసి తన తాలూకు తాటాకులు కొట్టుకుపోతున్నారనీ, పోలీసులు చర్య తీసుకోకపోతే దొమ్మీజరుగుతుందనీ రిపోర్టు ఇచ్చాడు. అందుపై 16వ తేదీన పోలీసులు విచారించి మునసబు రిపోర్టును త్రోసివేశారు.

తర్వాత చెరువు తాలూకు తాటాకు హరిజనులు కొట్టించారు. మునసబు 17వ తేదీన తన తాలూకు తాటాకు హరిజనులు కొట్టుకుపోయారని, పోలీసులకు ఇంకో రిపోర్టు ఇచ్చాడు.

గ్రామంలో ఎలాగైనా అశాంతి కల్పించి, తాను మునసబు కాబట్టి వ్యతిరేకులను ప్రజారక్షణ చట్టంక్రింద అరెస్టు చేయిస్తానని బహిరంగంగా చెపుతున్నాడు. ప్రభుత్వం యీ స్వార్థపరుని చర్యలు గమనించి ఇకముందు అక్రమాలు చేయకుండా తగు చర్య తీసుకోవాలని చలసాని నోపాలరావుగారు వ్రాస్తున్నారు.

సవరణ

28-3-1947 వ తేదీ ప్రజాశక్తి 3వ పేజీ మొదటి కాలంలో శీర్షిక కవిటం సహకార సంఘం "డైరెక్టర్ల తీర్మానాలకు" బదులు "జనరల్‌బాడీ తీర్మానాలకు", అనిసవరించి చదువుకోవాలి. (సం)

హాస్పిటలులో సంకెళ్ళు రోగి పారిపోతాడని వేసారట

పోలీసు దురంతాలపై సుబ్బరాయన్ సమర్థన

మద్రాసు, మార్చి 27

నేడు మద్రాసు అసెంబ్లీలో కామ్రేడ్ పిల్లలమర్రి ప్రశ్నకుసమాధానమిస్తూ పోలీసుశాఖామంత్రి సుబ్బరాయన్ ఎస్. ఐ. రైల్వే సమ్మె సందర్భంలో హాస్పిటలులో పడివున్న పరమేశ్వరన్‌ను మంచానికి పోలీసులు కట్టివేయడాన్ని సమర్థించారు. ...

కామ్రేడ్ వెంకటేశ్వర్లు: పార్టీ అహింసా పద్ధతి నవలంబిస్తుందని ప్రకటించినా కమ్యూనిస్టుపార్టీమీద దాడిచేయడం ప్రభుత్వం కక్షతో చేస్తూందా? లేక దాని విధానమే అదా?

మంత్రి: ఒకపార్టీమీద మరొకపార్టీ కక్ష వహించడం అనే మాటేలేదు. కమ్యూనిస్టు పార్టీ ధోరణ్యాన్ని ... ఎరుగుదురు.

కర్నూలుకు సిమెంటు ఫ్యాక్టరీ

కర్నూలుజిల్లాలో ... కేంద్ర ప్రభుత్వం ... మద్రాసు ప్రభుత్వం ...

డిటెన్యూల కేసులు విచారణకు సంఘం

నేడు మద్రాసు అసెంబ్లీలో ప్రజారక్షణ చట్టాన్ని సవరణ చేస్తూ ప్రవేశపెట్టిన బిల్లు చట్టం అయింది. మూతన సవరణ ప్రకారం ఇంతవరకూ వున్న ప్రత్యేక ... వర్గాలు రద్దుచేయబడినాయి.

విద్యాశాఖా డైరెక్టర్ వద్దకు రాయబారం

మద్రాస్, మార్చి 25

ఆంధ్రరాష్ట్ర టీచర్సు ఫెడరేషన్ కార్యనిర్వాహకసభ్యులు శ్రీ పోదూరి జోగయ్యగారు విద్యాశాఖా డైరెక్టర్ సి. డి. శెట్టిగారిని సందర్శించి ఉపాధ్యాయ కోర్కెలను తెలియజేస్తూ ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

ప్రభుత్వం ప్రకటించిన రివైజుడు స్కేల్సు ఉపాధ్యాయులందరికీ తీవ్ర అసంతృప్తి కలుగజేసిందనీ, కొందరు ఉపాధ్యాయులజీతాలకు పెంచకపోగా ఇతర డిపార్టుమెంట్ల ఉద్యోగులకంటె జీతాలు తగ్గించడం జరిగిందనీ, ఎయిడెడ్ పాఠశాలలలో పనిచేయు వుపాధ్యాయుల జీతాలలో హెచ్చు తగ్గులు రద్దుచేయాలనీ, పండితులు ఆంగ్ల డిగ్రీ పొందాలని నిర్ణయించుట అన్యాయమనీ మొదలగు అక్రమాలనుతొలగించి వర్కాలంలో ఉపాధ్యాయుల కోర్కెలను నెరవేర్చి సమ్మె చేయవలసిన అవసరంలేకుండా చేయాలని కోరారు.

డైరెక్టరు శెట్టిగారు ఉపాధ్యాయులకు చేయగలిగినంతవరకు సాహాయంచేస్తామనీ, ఉపాధ్యాయులు తమకర్తవ్యం మరువరాదనీ తెలియ జేశారు.

బట్టలసోడా కరువు

భీమవరం, మార్చి 22

భీమవరంలో గుండు కృష్ణావతారము అండ్ బ్రదర్సువారు బట్టలసోడా చిల్లర ...

లేఖలు

★

మోటారు కార్మికులపై పోలీసుల కేసులు

బెజవాడలో యం. డి. కె. 85 నెం. లారీ ఏలూరు రోడ్డుపై పోతుండగా, స్పీడుగా పోతున్నదంటూ పోలీసులు లారీ నాపివారు. ఇది అన్యాయమని చెప్పినా వినక, తప్పుచేశానని ఒప్పుకుంటే రు 2 మాత్రం జరిమానా వేస్తామని నిర్బంధించారు. అవిధంగానే కోర్టులో చెపితే మేజిస్ట్రేటు రు 100 జరిమానా విధించారు. ఇవ్వకో లేవంటే 10 రోజులు జైలుశిక్ష విధించారు.

లోగడ యిదేమాదిరి కేసుపెట్టి యం. డి. యం. 94 నెం. లారీ డ్రైవరును అరెస్టుచేసి వారంరోజులకు విడిచారు. ఇటువంటి చర్యలను అధికారులు అరికట్టాలి.

బెజవాడ అబ్దుల్ రహీం
27-3-47 కృష్ణాజిల్లా మోటారు సంఘం

ఆహారకమిటీ అధ్యక్షుని అక్రమాలు

కమ్యూనిస్టుకు బియ్యంయివ్వడట

పొదిలి ఆహారకమిటీ అధ్యక్షుడు అలవల నరసింహం ఆహారకమిటీని తన స్వార్థానికి ఉపయోగించు కుంటున్నాడు ...

— యస్. ఇస్మాయిల్ ...

గయలో పోలీసు-మిలటరీ సంఘర్షణ

5 గురు పోలీసుల మరణం

గయ, మార్చి 27

గయలో ఈవేళ పోలీసు సమ్మెకారులు ఆయుధాగారాన్ని, ఖజానాను స్వాధీనం చేసుకొన్నారు. మిలిటరీవచ్చి వారిపై కాల్పులు ప్రారంభించింది. పోలీసులు ప్రతిఘటించారు. ఆ సంఘర్షణలో 5 గురు పోలీసులు చనిపోయారు. ముగ్గురికి గాయాలు తగిలాయి. మిలిటరీకి ఎంతమందికి దెబ్బలు తగిలాయో తెలియదు.

సమ్మెకు కారకులని కమ్యూనిస్టుల అరెస్టు

పాట్నా, మార్చి 27

నిన్న జమాల్పూర్ ఆయుధాగారాన్ని పోలీసులు స్వాధీనపరచుకొని, తమ్ము నిరాయుధులను చేయడానికి వచ్చిన మిలిటరీతో 8 గంటలసేపు హోరాహోరిపోరాడి చివరకు లొంగిపోయారు. వారి నందరినీ మొత్తం 84 గురిని అరెస్టు చేశారు.

పాట్నాలో పోలీసులను, రిజర్వు పోలీసులనుకూడ నిరాయుధులను చేశారు. ఇంతవరకు 95 మందిని అరెస్టు చేశారు.

పోలీసు సమ్మెను ప్రోత్సహించారనే నేరానికి ఇద్దరు కమ్యూనిస్టులను పాట్నాలో అరెస్టు చేశారు. పోలీసు సమ్మెదారుల నాయకుడు రామానంద తివారీ యింతవరకు పోలీసులకు చిక్కలేదు.

రాష్ట్రవ్యాప్తమైన పోలీసు సమ్మెలో ఏవిధమైన మార్పులు లేవు.

ఆసియాదేశాల సభకు వియట్నామ్ ప్రతినిధులు

జవహర్కు హోచిమిన్ సందేశం

న్యూఢిల్లీ, మార్చి 27

నేటి సాయంకాలం ఆసియా దేశాల సభలో మహాసభకు ఆలస్యంగా వచ్చి చేరుకొన్న వియట్నాం, మంగోలియన్, ఫిలిప్పైన్ దేశాల ప్రతినిధులకు పండిట్ నెహ్రూ స్వాగతం ఇచ్చారు. వియట్నాంనుండి త్రావన్ గ్యూ, త్రావన్ ల్యూగార్లు వచ్చారు. వీరిలో గ్యూ కొచిన్ చీనాలోని ప్రతిఘటనోద్యమ సమితి మాజీ అధ్యక్షులు. నేడు వియట్నాం యుద్ధప్రాంతాలకు కమాండరు. రెండో ఆయన వియట్నాం నేషనల్ అసెంబ్లీ సభ్యులు. వీరు వియట్నామ్ రిపబ్లిక్ అధ్యక్షులు హోచిమిన్ పంపిన సందేశాన్ని పండిట్జీకి అందచేశారు.

వైజ్ఞానిక వ్యవహారాల ఉపసంఘంవారి నివేదికను నేడు మహాసభ ఆమోదించింది. పాశ్చాత్యులు విజ్ఞానశాస్త్రంలో పొందిన అభివృద్ధిని ప్రశంసించి, ఆసియాఖండం పాశ్చాత్యులవెనక ప్రాధేయపడకుండావుండాలంటే విజ్ఞాన విషయాలలో తీవ్రమైన అభివృద్ధి సాధించాలన్నారు. ఒక దేశానికి మరొక దేశానికి మధ్య వైజ్ఞానిక, శాస్త్రీయ సహకారాలను నిర్వహించేటందుకై ఒక అఖిల ఆసియా సంస్థను ఏర్పాటుచేయాలని, ఆసియావిశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని సూచించింది. ఒక ఏషియన్ ఇన్స్టిట్యూటును స్థాపించాలని అది వేరువేరు దేశాలు సాధించిన మంచి విషయాలను ఇతర దేశాలకు అందించేటందుకు కేంద్రంలాగ ఉపయోగపడాలని చెప్పారు. ఆసియా దేశాలలో అవిద్యా నిర్మూలనకు పథకాలు రిపోర్టులో ఆలోచించబడినాయి. చరిత్రలు తిరిగి వ్రాయాలన్నారు. వేరువేరు దేశాల మధ్య ఉపయోగించే భాషగా ప్రస్తుతం ఇంగ్లీషునే ఉపయోగించాలని రిపోర్టుసూచించింది.

తర్వాత బెంగాల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ స్కూలులో, సభలో పాల్గొన్న దేశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి ఉచిత విద్యార్థివేతనం ఇస్తామంటూ ఎస్. కె. రాయ్ వ్రాసిన జాబు సమావేశంలో చదివారు. ప్రతినిధులు హర్షామోదాలు చేశారు.

సభలో జపాన్ దేశప్రతినిధులుకూడా పాల్గొనడం ఉచితమని చాలమంది ప్రతినిధుల అభిప్రాయంగా తేలింది. ఫిలిప్పైన్స్ ప్రతినిధిమాత్రం "జపానీయులుచేసిన దౌర్జన్యాలను మరచిపోలేము. ఇంతలో వారిని పిలవక పోవడమే మంచిద"న్నాడు. సోవియటు, చీనా, ఆఫ్ఘనిస్థాన్, సయాం, టిబెట్ దేశాల ప్రతినిధులు జపానీయులు కూడా సభలో పాల్గొనడానికి సమ్మతి వెల్లడించారు.

వియట్-నామ్ ప్రతినిధిపై విచారణ వాయిదా

పారిస్, మార్చి 27

ఫ్రాన్సులోని వియట్-నామ్ ప్రతినిధివర్గ ఉపనాయకుడయిన డోంగ్-డాక్-మాడ్ ని ఫ్రెంచి అధికారులు ఇటీవల అరెస్టుచేశారు. ఇండోచైనాకు తీసుకుపోతున్న ఇతనిని, కమ్యూనిస్టుమంత్రుల ఒత్తిడివల్ల దారిలో ఫ్రెంచి సోమాలిలాండులో దించివేయవలసి వచ్చింది.

కొత్త ఫ్రెంచి హైకమీషనరు ఎమిలి బొలార్ట్ ఇండోచైనా చేరి, డోంగ్-డాక్-మాడ్ పై విచారణ జరిపితే ఎలాంటి పరిస్థితులు ఏర్పడతాయి అన్న విషయాన్ని పరిశోధించే వరకు అతనిని సోమాలిలాండులోనే ఉంచుతామని ఫ్రెంచి ప్రభుత్వ ఈవేళ ప్రకటించారు.

గుంటూరుజిల్లా [illegible] రైతుల సభ

ఏప్రిల్ 2 వ రెంటపాళ్ళలో

ఏప్రిల్ 2 వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట నుండి ప్రతినిధుల సమావేశం జరుగుతుంది. రాత్రి బహిరంగసభ జరుగుతుంది. రెంటపాళ్ళ సత్తెనపల్లి రైల్వే స్టేషనుకు 4 మైళ్ళ దూరం వుంటుంది.

పెట్టుబడిపై పన్నుతగ్గింపు కార్మికులకోసమట

బడ్జెట్ చర్చలకు లియాకత్ జవాబు

సరిహద్దువిధానం ఇప్పుడేమార్చలేమని నెహ్రూ

న్యూఢిల్లీ, మార్చి 27

కేంద్ర శాసనసభలో నేడు బడ్జెట్ ప్రతిపాదనలను అమలు జరపాలని ఆర్థిక సభ్యుడు తెచ్చిన బిల్లు అంగీకరించబడింది. చర్చ నాలుగురోజులు సాగింది. రేపు బిల్లులోని ఒకొక సూత్రాన్ని తీసుకొని చర్చిస్తారు.

మొన్నటి చర్చలో అబ్దుల్ గనీఖాన్ సరిహద్దు రాష్ట్రం బ్రిటిష్ ఏజంట్లు చేస్తున్న అక్రమాలను వివరించి ఈ బ్రిటిష్ ఉద్యోగులను తొలగించాలని తీవ్రంగా వాదించారు. అందుకు సమాధానమిస్తూ నెహ్రూ యిలా అన్నారు:

సరిహద్దు విధానం మారుతుంది

"సరిహద్దు విధానాన్ని బ్రిటిష్వారిలాగా మనం కొనసాగించరాదు. సహకారదృష్టితో కొండజాతి ప్రజల ఆర్థిక కష్టాలను తొలగించాలి. అసలు తగాదాలకు మూలకారణాలను తొలగించాలి. దోపిడీలను, మనుష్యులను ఎత్తుకుపోవడాన్ని మనం సహించరాదు.

"కొండజాతి ప్రజలకు ఇష్టంలేని నీతి వారిపై మనం రుద్దరాదు. వారిజోలికి భారత ప్రభుత్వంపోదు. కాని వారు తమ సరిహద్దు ప్రాంతాలలోని ప్రజలజోలికి కూడ పోరాదు. ఈ రెంటికీ మనం సామరస్యం ఏర్పరచాలి.

"వీరికోసమని డబ్బును ఖర్చుపెట్టడం చాలరోజులుగా జరుగుతూవచ్చింది. కాని అందువల్ల లాభం కలుగలేదు. డబ్బును ఖర్చుపెట్టినవిధానం సరైందికాదు.

పాతవిధానంతోపాటు పాత ఉద్యోగులూ మారాలి

"కేవలం కొండజాతి నాయకుల సంగతి మాత్రమే కాక, అక్కడి సామాన్యప్రజల సంగతి చూడవలసినసమయం వచ్చింది. సామాన్యప్రజల జీవితప్రమాణం ఎక్కువ చేయాలనే దృష్టితోనే నవవిధానం ఏర్పడాలి.

"పాతకాలపు విధానాన్ని అనుసరించడం వల్లనే నేడు సరిహద్దు పాలనావ్యవస్థ ఇలా ఉంది. అది ఇప్పటిపరిస్థితులకు సరిపడదు. పాత ఆఫీసర్లు కొత్త విధానాన్ని అమలు జరుపలేరు.

"ఈ విషయాలన్నిటికి రాజ్యాంగ సభ నియమించిన ఉపసంఘం ఒకటి రెండు నెలలలో పరిశీలిస్తుంది. ఇప్పుడు మట్టుకు నేను చెప్పగలిగిందిలేదు. పెద్ద మార్పులు అవసరమే కాని అలాంటి మార్పులను వెంటనే ప్రవేశపెట్టగలుగుతామని చెప్పలేను."

తర్వాత చాలమందిసభ్యులు బడ్జెట్ ప్రతిపాదనలపై మాట్లాడారు. అహమ్మద్ జాఫర్ మాట్లాడుతూ పొగాకు, అగ్గిపెట్టెల పరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనంచేసుకోవాలన్నారు. అలాచేస్తే పొగాకుపరిశ్రమల్లో రూ. 23 కోట్లు గాక రూ. 70 కోట్లువస్తుందనీ, అగ్గిపెట్టెలలో 80 కోట్లు వస్తుందని ఆయనన్నారు. తపాలా చార్జీలు తగ్గాలన్నారు. ఎక్కువమంది కాంగ్రెసుసభ్యులు ధనికులపై పన్నులకు అసమ్మతి తెలిపారు. కాని, ఆర్థిక సభ్యుడు రాజీపడినందుకు అభినందించారు.

డిఫెన్సుకార్యదర్శితియ్యమాటలు

డిఫెన్సుశాఖకు 180 కోట్లు ఖర్చు పెడుతున్నారని, ఇది అసలు దేశాదాయంలో సగం తినుకుంటుందని శ్రీ ప్రకాశ్ మొదలైన సభ్యులు తీవ్రంగా విమర్శించినందుకు డిఫెన్సుకార్యదర్శి ఓదార్పులు చెప్పదలచుకున్నారు.

"ఈ సభవారిలాగే మేమూ మిలిటరీఖర్చు తగ్గించాలనే చూస్తున్నాము. సేనను భారతీయం చేసేవిషయం వేసిన కమిటీ సిఫారసులను సాధ్యమైనంత వరకు అమలు జరుపుతాము" అని మాత్రమే [illegible] గలిగాడు.

ఆర్థిక సభ్యుని జవాబు

చర్చకు సమాధానమిస్తూ ఆర్థిక సభ్యుడు లియాకతాలీఖాన్ ఇలా ఉపన్యసించాడు.

"బడ్జెటును కేవలం లోటుపూడ్చ[illegible] కాక కొన్ని సాంఘిక ఉద్దేశాలతో తయారు చేశాము. ప్రజలకోసం మేమేమీ చేయ[illegible]టున్నారు. మేము చేసిన పనులివి: ఉప్పుపన్ను తొలగించాము. ఆదాయపుపన్ను మితిని హెచ్చించాము. 17 కోట్ల 86 లక్షల రూపాయలను ఆహార పదార్థాల దిగుమతి సబ్సిడీక్రింద ఇస్తున్నాము. ఇదిగాక, విద్య, ఆరోగ్యం, పారిశ్రామికోత్పత్తి వగైరాలకుగాను రాష్ట్రప్రభుత్వాలకు రూ. 12 కోట్లు ఇస్తున్నాము. ఇందుకోసమే ఇదిగాక రాష్ట్ర ప్రభుత్వాలకు 82 కోట్ల రూపాయలు అప్పుగా ఇచ్చాము" అని తర్వాత వివిధ ప్రణాళికలకు రూ. 111 కోట్ల 70 లక్షల రూపాయలు ఖర్చుపెడుతున్నట్లు ఆర్థికసభ్యుడొక జాబితాను చదివాడు.

బడ్జెట్ భారత ప్రభుత్వాని కంతటికి చెందినది

"ఈ బడ్జెట్ ప్రతిపాదనలను కేవలం ఆర్థికశాఖవారు తయారు చేశారా లేక భారత ప్రభుత్వమా అని కొందరు ప్రశ్నించారు. ఈ ప్రతిపాదనలన్నీ భారత ప్రభుత్వమే తయారు చేసింది. నేను మొండి [illegible]ద్యోగినే అయి ఉంటే నా బిల్లులకు-ఏ సవరణలనూ ఒప్పుకొని ఉండను. అప్పుడు మీరందరూ నేమా బ్రిటిష్ ఉద్యోగుల్లాగే చేస్తున్నారని అని ఉండేవారు. నేను కొన్నిటిని ఆమోదించినందుకు తిరిగి విమర్శిస్తున్నారు."

ఆర్థికసభ్యుడు పెట్టుబడిదారుల పట్ల ఒదిక్కి, వారిదిక్కి లొంగిపోయి లాభాలపన్ను పెట్టుబడి పన్నులలో చాల తగ్గింపులు, మినహాయింపులు చేశాడు. కాని దానిని కప్పిపుచ్చుకునేందుకని కార్మికుల సౌకర్యార్థం కొంతడబ్బును పెట్టుబడిదారుల వశంలో ఉంచడానికి ఇలా చేశానన్నాడు. పెట్టుబడిదారుల పక్షం వహించి, మరొకవేపు కార్మికులకున్న ఒక్క సమ్మె ఆయుధాన్ని కూడ నిర్మూలించడానికి భారతప్రభుత్వం చట్టాలు చేస్తున్నది. కార్మికుల జీవిత ప్రమాణానికి అనుకూలమైన జీతాలను గాని, సౌకర్యాలను గాని ప్రభుత్వం హామీయిస్తూ ఒక్క చట్టాన్ని కూడ చెయ్యలేదు. జీవితవ్యయం పెరిగిపోయి, అందుకు అనుగుణంగా జీతాలు కావాలని కార్మికులు విధిలేక సమ్మెచేస్తే ప్రజాప్రభుత్వాలే కాల్పులతో, అరెస్టులతో అణచజూస్తున్నవి. ఇలా వాస్తవపరిస్థితి కనబడుతుంటే, కార్మికుల సౌకర్యాలకని పెట్టుబడిదారులపై పన్నులు తగ్గించామనడం విచిత్రంగా కనిపిస్తుంది.

తర్వాత ఇంగ్లాండులో పన్నులకన్నా ఇక్కడ పన్ను రేటు ఎక్కువన్న పెట్టుబడిదారుల మాటలకు చక్కగా జవాబు చెప్పాడు. బ్రిటన్కూ ఇండియా జీవిత ప్రమాణంలో వున్న విభేదాన్నిబట్టి చూడాలన్నారు. ఇంగ్లాండులో సామాన్యంగా నెలజీతం 270 లేక 280రూ|| ఉంటుంది. ఇండియాలో జీతం రూ|| 60 వుంటే హెచ్చు. కాబట్టి ఈ లెక్క ప్రకారం చూస్తే ఇండియాలో 60 వేల రూపాయల ఆదాయం వస్తూనే పన్ను వేయవలసివుంటుందని, అటువంటి 1లక్ష, 20 వేల రూపాయల ఆదాయంపైనే పన్నువేస్తున్నామని అన్నాడు.

తర్వాత రిజర్వుబాంకు చట్టాన్ని సవరిస్తూ నాలుగురోజుల్లో బిల్లును ప్రవేశపెడతానన్నాడు.

కొన్ని ప్రత్యేక పన్నులను తొలగించలేకపోయినందుకు ఆర్థిక సభ్యుడు ఒప్పుకున్నాడు. తన పన్నుల విధానం మూలంగా పరిశ్రమలకు దెబ్బ తగులదన్నాడు.

తర్వాత బిల్లును సభవారు అంగీకరించారు.

అమెరికా ప్రభుత్వం పెట్టుబడిదారుల కీలుబొమ్మ

ట్రూమన్ ప్రకటనలో గుట్టు

వాషింగ్టన్, మార్చి 27

గ్రీసు, టర్కీ ప్రభుత్వాలకు అమెరికా వెంటనే సహాయం చేయకపోతే పడమటి ఆసియాలో కల్లోలం వస్తుందని అమెరికా ప్రభుత్వం ప్రచారం చేస్తూంది. ఆ దేశాల క్షేమం తప్ప తనకు ఏలాంటి స్వార్థదృష్టి లేనట్లు మాట్లాడుతూంది.

కాని, వీరి అసలు ఉద్దేశాలను, చెస్టర్ మూర్ అనే రిపబ్లికన్ పార్టీ శాసనసభ్యుడు విదేశ వ్యవహార ఉపసంఘం యెదుట ఈ వేళ బయటపెట్టాడు.

"గ్రీసు, టర్కీ ప్రభుత్వాలకు వెంటనే సహాయం చేయకపోతే సౌది అరేబియా మొదలైన పడమటి ఆసియా దేశాల్లోని అమెరికా చమురు పరిశ్రమలకు ప్రమాదం సంభవిస్తుంది.

"ముందు ముందు యుద్ధాలువస్తే అరేబియాలోని అపారమైన చమురు సంపద మనకెంతైనా ఉపయోగపడగలదు. అక్కడి మన ప్రయోజనాలను దక్కించుకోవాలంటే, ఆ ప్రదేశాలను పోనియకుండ [illegible] కాపాడాలి." అని ఇతను వ్యక్తంగా బయటపెట్టాడు.

ప్రఖ్యాత రచయిత్రి పెరల్ బక్ ఖండన

న్యూయార్కు, మార్చి 28

సుప్రసిద్ధ రచయిత్రి పెర్ల్బక్ ట్రూమన్ ప్రకటనను ఖండిస్తూ, ఈవిధానాన్ని కొనసాగిస్తే అతిత్వరలోనే మరొక యుద్ధం తప్పదని హెచ్చరించింది.

కమ్యూనిజం ఒకరు బలవంతంగా రుద్దితే వచ్చేదికాదని వివరించింది. పరాయిపాలన, పీడనను, దుర్భర దారిద్ర్యాన్ని తొలగించుకోడానికి ప్రజలే కమ్యూనిజం వైపుకు మొగ్గుతారని తెలిపింది.

"గ్రీసులో ప్రజా పీడకులకు ఆయుధాలు సప్లయిచేయడానికి సిద్ధమయింది, అదంతా కమ్యూనిజాన్ని అరికట్టడానికేనంటే ఎవ్వరూ నమ్మరు.

"చైనా, కొరియా దేశాల్లో అమెరికా ప్రభుత్వవిధానాలను పరిశీలిస్తే, ప్రజాతంత్ర స్థాపనపట్ల వీరికి ఏ విధంగా ఉత్సాహం ఉందని ఎవ్వరూ అనుకోరు" అని అంటున్నది.

కమ్యూనిజానికి [illegible] అమెరికావారు అవలంబిస్తున్న విధానాన్ని [illegible] వరకు [illegible] ఎదుర్కొనడానికి [illegible] జాగ్రత్త పడాలని హెచ్చరించింది.

సామ్రాజ్యవాదుల యుద్ధ పిపాసను [illegible] అరికట్టడానికి మిత్రరాజ్య సమితి [illegible] తీసుకోవాలంది. అమెరికా [illegible] విధానాన్ని ప్రతిఘటించడానికి [illegible] అభివృద్ధికాముకు లందరూ బలపరచాలంది.

ప్రజా రాజ్యాలపట్ల బ్రిటన్ కక్ష

ఆహార సప్లయిగురించి యుగోస్లావియా కోరికయడల నిరాకరణ

లండన్, మార్చి 28

యుగోస్లావియాలో ఆహారపదార్థాలకొరత ఏర్పడుతూంది. కాబట్టి రెండు లక్షల టన్నుల ఆహార పదార్థాలను సప్లయ్ చేసి తోడ్పడాలని మిత్ర రాజ్య పునర్నిర్మాణ సంఘానికి యుగోస్లావియా ప్రభుత్వం అర్జీ పెట్టింది. మిత్రరాజ్యపునర్నిర్మాణసంఘం బ్రిటన్ ఈ కోరికను బలపరచ దలచుకోలేదని అధికార వర్గాలవలన తెలుస్తూంది.

యుగోస్లావియాలో ఆహారకొరత లేదు—క్లిష్ట పరిస్థితి ఏదైనా ఏర్పడితే, అది ప్రభుత్వ దుష్పరిపాలనఫలితమే అని ఈ అధికార వర్గాలు భావిస్తున్నారట. ఇటువంటి పరిస్థితుల్లో మిత్రరాజ్యసమితి సహకారాన్ని సిఫారసు చేయనక్కరలేదట. యుగోస్లావియా ప్రభుత్వ దుష్పరిపాలనకు ఉదాహరణ అంటూ, యుగోస్లావియాలో ఎక్కువ కాయకష్టంచేసే వారికి బ్రిటన్లో కన్నా రెండింతలు రేషన్ ఇవ్వడాన్ని పేర్కొన్నారు.

గ్రీకు గెరిల్లాలకు కమ్యూనిస్టులకు చీలికలు [illegible]

ఏథెన్సు, మార్చి 27

కమ్యూనిస్టుప్రముఖుడు, మాజీ వ్యవసాయశాఖమంత్రి అయిన జాన్ జెవ్కాస్ ను సాలోనికాలో గ్రీకు పాసిస్టులు ఇటీవల హత్యచేశారు. అతని అంత్యక్రియల్లో పాల్గొనడానికి గ్రీకుకమ్యూనిస్టుపార్టీ నాయకుడైన జకారియాడిస్ వెళ్ళాడు. అంత్యక్రియల తరువాత జకారియాడిస్ ఎవ్వరికీ కనబడలేదు. దీనిని అవకాశంగా తీసుకొని, గ్రీకు పాసిస్టు ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. గ్రీకు గెరిల్లానాయకుడు జనరల్ మార్కాస్ జకారియాడిస్ ను [illegible] జకారియాడిస్ కమ్యూనిస్టుపార్టీకి ద్రోహం చేశాడని ఒక ప్రకటన చేసినట్లూ యీ ప్రభుత్వం తెలిపింది. జనరల్ మార్కాస్ జకారియాడిస్ [illegible] గెరిల్లా [illegible] కమ్యూనిస్టులకూ గెరిల్లాలకూ చీలికలు కలిగించాలని వీరి కుట్ర.

జకారియాడిస్ క్షేమంగానే ఉన్నాడు. [illegible] కమ్యూనిస్టు అధికారి ప్రభుత్వ ప్రకటన [illegible] అని ప్రకటించారు. [illegible] పెట్టలేదు.

Edited, Printed and Published by Katragadda Rajagopala Rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE